**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:141 | volume:1, Issue:141 | శుక్రవారం 19 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహణ



**డిసెంబర్ 18 :** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో, పూర్తిగా ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించినందుకు ఎన్నికల యంత్రాంగానికి, అధికారులకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ధనసరి అనసూయ సీతక్కతో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం మీడియా సమావేశంలో మాట్లాడారు.నిగ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 12,728 గ్రామ పంచాయతీలకు గాను 12,702 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగగా, ప్రజలు స్వేచ్ఛగా తమ తీర్పును వెల్లడించారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన అనంతరం ప్రజల ముందుకు వెళ్లగా, 7,527 గ్రామ పంచాయతీల్లో అంటే సుమారు 66 శాతం ప్రాంతాల్లో ప్రజల మద్దతు లభించిందని తెలిపారు. ఇది ప్రభుత్వంపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.నిబీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశంపై శాసనసభ సమావేశాల్లో చర్చించి, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాల మేరకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పాలన సాగించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.నిరాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి బోనస్, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళా సమాఖ్యలకు రూ.27 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు, 4.5 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు, తొలి ఏడాదిలోనే 61 వేల ఉద్యోగాల భర్తీ, ఎస్సీ వర్గీకరణకు పరిష్కారం, బీసీ కులగణన వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం క్రమపద్ధతిలో అమలు చేస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒకవైపు ఆదాయం పెంచుకుంటూ, మరోవైపు దుబారాను తగ్గిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగకుండా ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కుల అంశాన్ని పూర్తి వివరాలతో శాసనసభలో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి



**డిసెంబర్ 18** : రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ పునర్వైభవానికి ఇదే ఆరంభమని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు.నిసర్పంచ్ ఎన్నికల ఫలితాలు పార్టీ శ్రేణులకు నూతనోత్సాహాన్ని ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఎదురైన పరాజయాన్ని ప్రజలు సరిదిద్దుతున్నారని వ్యాఖ్యానించారు. భువనగిరి, ఆలేరు, మునుగోడు, తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాల్లో కలిపి జిల్లావ్యాప్తంగా 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం చిన్న విషయం కాదని కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందన్నారు.నికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత దిగజారిందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఖండించారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజలు ఈ పరిణామాలను గమనిస్తున్నారని అన్నారు. అధికారులు కూడా అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించే ప్రయత్నాలపై న్యాయపోరాటంనిచేస్తామని హెచ్చరించారు.నిరైతుబంధు, పింఛన్లు వంహామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. రైతులకు రావాల్సిన సహాయం అందక అల్లాడుతున్న పరిస్థితి నెలకొందని అన్నారు. రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, పార్టీ బీ-ఫామ్‌పై జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఘన విజయం అందించాలని కార్యకర్తలకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఎవరి సొంతం కాదని, అవి ప్రజలకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన హక్కులని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ విజయాలు ప్రజల విశ్వాసానికి నిదర్శనం



**డిసెంబర్ 18** : స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.నిఈ సందర్భంగా అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లందు, పినపాక, కొత్తగూడెం నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో గెలుపొందిన సుమారు 400 మందికి పైగా సర్పంచులు, వందలాది మంది వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలు ప్రజల ఆశీర్వాదానికి, ఇందిరమ్మ పాలనపై ఉన్న నమ్మకానికి స్పష్టమైన నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు.రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే విజయాలను పునరావృతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని, ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడకంపై తెలంగాణ పోలీసుల హెచ్చరిక




**హైదరాబాద్, డిసెంబర్ 18** : డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ పోలీసులు ప్రజలకు కీలక హెచ్చరిక జారీ చేశారు. వాహనం నడుపుతూ ఫోన్ మాట్లాడటం, మెసేజ్‌లు చూడటం లేదా టైప్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీస్తుందని పోలీసులు తెలిపారు.నిడ్రైవింగ్‌లో ఫోన్ మాట్లాడటం వల్ల దృష్టి పూర్తిగా రోడ్డుపై ఉండదని, ఫోన్ మాట్టాడుతూనే డ్రైవింగ్ చేయడం ప్రమాదాన్ని మరింత పెంచుతుందని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ మత్తులో డ్రైవింగ్ చేసినట్లే ప్రమాదకరమని స్పష్టం చేశారు. డ్రైవింగ్ సమయంలో విక్షేపం (డిస్ట్రాక్షన్) వల్ల ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు.నిఅలాగే నిర్లక్ష్యపు డ్రైవింగ్‌లో ప్రమాదాలు భారీగా పెరుగుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం ప్రాణ నష్టానికి దారితీస్తోందని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు.నిప్రజలు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీసులు చూతీతీఅజమాశ్రీఅజవ అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్‌ను పూర్తిగా దూరంగా ఉంచాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గాంధీ భవన్ నుంచి కాంగ్రెస్ నిరసన ర్యాలీనిని



**డిసెంబర్ 18** : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ భవన్ నుంచి భారీ నిరసన ర్యాలీ ప్రారంభమైంది. బీజేపీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించేందుకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు.నిఈ ర్యాలీలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన నేతలు, మహిళా విభాగాల ప్రతినిధులు ర్యాలీలో పాల్గొని నినాదాలు చేశారు.నికేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని, ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తోందని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా ఆరోపించారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని వారు స్పష్టం చేశారు. ర్యాలీ సందర్భంగా గాంధీ భవన్ పరిసరాలు కాంగ్రెస్ నినాదాలతో మార్మోగాయి. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తూ, బీజేపీ కార్యాలయం ముందు ధర్నా ద్వారా తమ డిమాండ్లను తెలియజేయనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## రష్యా సైన్యంలో 202 మంది భారతీయులు చేరిక



**డిసెంబర్ 18** : 2022 నుంచి ఇప్పటివరకు రష్యా సైన్యంలో మొత్తం 202 మంది భారతీయులు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వారిలో 26 మంది యుద్ధంలో మరణించగా, మరో ఏడుగురు గల్లంతైనట్లు రాజ్యసభకు తెలిపింది. ఈ విషయాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే, కాంగ్రెస్ ఎంపీ రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వివరించారు.నిభారత్ చేపట్టిన దౌత్యపరమైన చర్యల ఫలితంగా ఇప్పటివరకు 119 మంది భారతీయులను రష్యా సైన్యం నుంచి విడుదల చేయించి స్వదేశానికి తీసుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. ఇంకా సుమారు 50 మంది భారతీయులు విడుదల కోసం ఎదురుచూస్తున్నారని, వారి భద్రత, సంక్షేమం, వీలైనంత త్వరగా భారత్‌కు రప్పించేందుకు రష్యా అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు.నియుద్ధంలో మరణించిన 26 మందిలో 10 మంది మృతదేహాలను భారత్‌కు తరలించినట్లు ప్రభుత్వం ధృవీకరించింది. మరో ఇద్దరి అంత్యక్రియలు భారత రాయబార కార్యాలయం సహకారంతో రష్యాలోనే స్థానికంగా నిర్వహించినట్లు తెలిపింది. మరణించిన లేదా గల్లంతైన వారిలో కొందరిని గుర్తించేందుకు 18 మంది భారతీయుల కుటుంబ సభ్యుల డీఎన్ఏ నమూనాలను రష్యా అధికారులతో పంచుకున్నామని మంత్రి వివరించారు.నిరష్యాలోని భారత రాయబార కార్యాలయం విడుదలైన భారతీయులకు ప్రయాణ పత్రాలు, విమాన టిక్కెట్లు, ఇతర అవసరమైన లాజిస్టికల్ సహాయం అందిస్తోందని కేంద్రం పేర్కొంది. ఈ అంశాన్ని ఇరు దేశాల నేతలు, మంత్రులు, ఉన్నతాధికారుల మధ్య జరిగిన పలు సమావేశాల్లో ప్రస్తావించినట్లు తెలిపింది. మిగిలిన భారతీయులందరినీ సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే వరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు హామీ ఇచ్చింది.

# ఉమ్మడి జిల్లా టోర్నీ జిల్లా జట్టు ఎంపిక



**పెబ్బేరు.డిసెంబర్ 18 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు క్రికెట్ గ్రౌండ్లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి స్మారక క్రికెట్ టోర్నమెంట్ రాష్ట్ర టి20 టోర్నీలో పాల్గొనే ఉమ్మడి మహబూబ్ నగర్ నుండి వనపర్తి జిల్లా జట్టు ఎంపిక జరుగుతుందని.ఎండి సిఏ ప్రధాన కార్యదర్శి ఎం రాజశేఖర్ ఒక ప్రకటన విడుదల చేశారు.ఇట్టి సెలక్షన్స్ మహబూబ్ నగర్అబిద్ హుస్సేన్ మరియు పెబ్బేర్ శంకర్ క్రికెట్ కోచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.50 మంది క్రీడాకారులు పాల్గొనగ అందులో 15 మంది సెలెక్ట్ కాగా నలుగురు స్టాండ్ బాయి గా ఎంపిక జరిగాయి .ఈ కార్యక్రమంలో శంకర్ క్రికెట్ ఆకాడమీ జె శంకర్.జి సాయికుమార్.ఎమ్.రాములు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడికి తగిన గౌరవం దక్కింది



**ములుగు జిల్లా డిసెంబర్18 మన వార్త ప్రతినిధి**ములుగు జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ విచ్చేసి నూతనంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ పదవికి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరెడ్డి భగవాన్ రెడ్డి ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా పదిలం : మాజీ ఎంపీ నామ

**మధిర, డిసెంబర్18( మన వార్త):**తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా పదిలంగా ఉందన్న విషయం ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలతో స్పష్టమైందని బీఆర్ఎస్ మాజీ



లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులకు నామ అభినందనలు తెలిపారు. రానున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే ఐక్యత, ఇదే ఉత్సాహంతో పని చేస్తే ఘన విజయం సాధ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని,బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను మరోసారి చూడాలనే ఆకాంక్ష బలంగా ఉందన్నారు.అధికార పార్టీ ఆగడాలకు తట్టుకొని కూడా బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసి గెలుపొందిన ప్రజాప్రతినిధుల విజయం అధికార పార్టీకి చెంపపెట్టులాంటిదని అన్నారు.ఒత్తిళ్లు, బెదిరింపులు,అడ్డంకులు ఎదురైనా ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు గ్రామీణ స్థాయిలో బిఆర్ఎస్ శ్రేణులు చేసిన పోరాటం ప్రశంసనీయమన్నారు.ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గెలిచినా ఓడినా గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామ పాలనలో సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యుల పాత్ర కీలకమని తెలిపారు.ప్రజల నమ్మకాన్ని గెలిచిన ప్రజాప్రతినిధులు ఆ నమ్మకాన్ని మరింత బలపర్చే విధంగా పనిచేయాలన్నారు.బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని,అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలై గ్రామాల రూపురేఖలు మారాయని అన్నారు.అదే అభివృద్ధి దిశను కొనసాగించాల్సిన బాధ్యత ఇప్పుడెన్నికైన ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అడ్డదారులు తొక్కుతుంది: లింగాల కమల రాజు



**మధిర డిసెంబర్18( మన వార్త):**వంగవీటి గ్రామం కార్యకర్తల సమావేశంలో నైతిక విజయం బిఆర్ఎస్ దే. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అడ్డదారులు తొక్కింది. లింగాల కమల్ రాజు అన్నారునిమధిర మండలం, వంగవీడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అనేక అడ్డదారులు తొక్కుతుందని మొదట 3 ఓట్లు తో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిచినప్పటికి అధికారాన్ని అడ్డం పెట్టుకుని భట్టి విక్రమార్క మెప్పు కోసం అధికారులు 4 ఓట్లు తో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించటాన్ని తీవ్రంగా ఖండించారు.నిఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, నిమధిర మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చావా వేణుబాబు, వంగవీటి మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి, మధిర పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాస రావు, మధిర మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ వైవి అప్పారావు, మధిర శివాలయం మాజీ అధ్యక్షులు వంకాయలపాటి నాగేశ్వరరావు, మధిర పట్టణ బిఆర్ఎస్ నాయకులు ఆళ్ల నాగబాబు, బత్తుల శ్రీనివాస రావు, దర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.నిఅనంతరం మధిర పట్టణంలోని పలు కుటుంబాలను పరామర్శించారు.

# పెద్దమ్మ ఆలయంలో హుండీ చోరీ...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 18 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట నిచందంపేట గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో గురువారం మధ్యాహ్నం హుండీ చోరీ జరిగింది గత గత వారం రోజుల క్రితం పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించగా పెద్ద మొత్తంలో నగదు బంగారు ముక్కుపుడకలను భక్తులు హుండీలో వేశారు అయితే మధ్యాహ్నం హుండీని గుర్తుతెలియని దుండగులు తాళం పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు గత మూడు నెలల వ్యవధిలో రెండుసార్లు దొంగతనం జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షులు తాటికొండ యాదగిరి తెలిపారు

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న వ్యక్తులపై కేసు



**జహీరాబాద్, డిసెంబర్ 18 (మన వార్త):** బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె వినయ్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి పస్తాపూర్ శివారు ఆర్ఎల్ఆర్ పాఠశాల పక్కన ముగ్గురు వ్యక్తులు కూర్చుని మద్యం సేవిస్తూ, చుట్టు పక్కల ఉన్న ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న సమాచారంతో, పట్టణ ఎస్ఐ 2 శ్రీనివాస్ రెడ్డి తో, సిబ్బందితో కలిసి మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ వినయ్ కుమార్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## గ్రామంలో చర్చించాకే ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించాలి...



**– గ్రామపంచాయతీ కార్యాలయ గేటుకు తాళం వేసి ఆందోళన వ్యక్తం చేసిన గ్రామస్తులు...**

**చిన్న శంకరంపేట డిసెంబర్ 18 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఉపసర్పంచ్ ఎన్నిక ఉద్రిక్తత పరిస్థితికి దారి తీసింది, ఉప సర్పంచ్ ఎన్నిక రెండుసార్లు వాయిదా పడడంతో గురువారం నిర్వహించేందుకు అధికారులు నిర్ణయించారు, ఇప్పటికే గెలిచిన మెజార్టీ వార్డు సభ్యులను ఉపసర్పంచ్ పై ఆశ ఉన్న సభ్యులు క్యాంపుకు తీసుకెళ్లడంతో గ్రామస్తులు ఆగ్రహించారు, గ్రామంలో చర్చించాకే ఉప సర్పంచ్ ఎన్నిక జరపాలని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కార్యాలయానికి తాళం వేసి ఆందోళనకు దిగారు, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించే ప్రయత్నం చేసిన ఆందోళనకారులు వినకపోవడంతో విషయాన్ని మొత్తం జిల్లా అధికారులకు తెలియజేశారు దీంతో పరిస్థితులు బాగా లేనందున మెదక్ ఆర్డీవో కార్యాలయంలో ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు వార్డు సభ్యులకు నోటీసులను అందచేసి ఆర్డీవో కార్యాలయానికి రావాలని వార్డు సభ్యులకు తెలియజేసి ఎంపీడీవో దామోదర్ రిటర్నింగ్ ఆఫీసర్ శివకుమార్ లు ఆర్డీవో కార్యాలయానికి వెళ్లిపోయారు, సిఐ వెంకటరాజా గౌడ్ తన సిబ్బందితో కార్యాలయం వద్దకు చేరుకొని గ్రామస్తులతో చర్చలు జరిపిన గ్రామస్తులు వినకపోవడంతో ఎన్నికల అధికారులకు పరిస్థితులను వివరించారు దీంతో ఉపసర్పంచ్ ఎన్నికలు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించేందుకు వెళ్లిపోయారు.

## డిసెంబర్ 21వ తేదీన జాతీయ లోక్ అదాలత్



**–ఎస్ ఎం విజయ్ కుమార్, ఐపిఎస్ నిసిద్దిపేట్ పోలీస్ కమిషనర్...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 18, ( మన వార్త ప్రతినిధి)**డిసెంబర్ 21న తేదీన జాతీయ లోక్ అదాలత్ జరగనున్నది. చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశం. రాజీ పడ దగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ని లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజి పడవచ్చు .చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని , డబ్బులను వృధా చేసుకోవద్దు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్లో రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వాళ్ల ని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పిస్తున్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలియజేయడమైనది.

# పుష్కర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 18 (మన వార్త ప్రతినిధి):**2027లో గోదావరి, 2028లో కృష్ణా పుష్కరాలను పురస్కరించుకొని నది తీర ప్రాంతాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా





కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ, ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థ ప్రతినిధులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నవీన్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర అధికారులు పలు సూచనలు చేశారని, ఏర్పాట్లు, సమన్వయ చర్యలపై సమీక్షించారని తెలిపారు. గోదావరి పుష్కరాలు 2027, కృష్ణా పుష్కరాలు 2028 లను సురక్షితంగా, సవ్యంగా, భక్తులకు అనుకూలంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పుష్కరాల ప్రణాళిక, సమన్వయం, అమలు బాధ్యతలను ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖకు అవసరమైన సమగ్ర వివరాలను అందిస్తామని, పుష్కర ఘాట్లపై క్షేత్ర స్థాయి పరిశీలనలు ఇప్పటికే నిర్వహించామని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ను జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 11 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు ఉన్నాయని, భక్తుల సందర్శన సంఖ్య ఆధారంగా ఈ ఘాట్లను 3 టియర్స్గా విభజించడం జరిగిందని తెలిపారు. ఆయా ఘాట్ల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనను పుణ్యక్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పునరుద్ధరణ, స్నానఘాట్ల అభివృద్ధి, రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తాం

**–నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు ఘనంగా సన్మానం...**

**–రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 18, ( మన వార్త ప్రతినిధి)**హుస్నాబాద్ నియోజకవర్గంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లు ,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులకు,ముఖ్యమంత్రి పక్షాన,పీసీసీ పక్షాన బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగానిహుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 173 సర్పంచ్ లకు గాను సైదాపూర్ మండలంలో 2 గ్రామాలకు ఎన్నికలు కాలేదని,మొత్తం 171 గ్రామ పంచాయతీ లకు ఎన్నికలు జరిగాయన్నారు.కాంగ్రెస్ పార్టీ సొంతగా 108 మంది గెలిచారని 11 మంది ఇండిపెండెంట్ లు కాంగ్రెస్ లోకి వస్తున్నారన్నారు. 119 మంది కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు అవుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ 40 ,బీజేపీ 10 ,సీపీఐ 2 గ్రామ పంచాయతీలు గెలిచాయని,సర్పంచ్ లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి తో విజయం సాధించారన్నారు.ప్రజా పాలన ప్రభుత్వలో



అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆశీర్వదించారని,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, రైతు భరోసా,రైతు రుణమాఫీ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉద్యోగాల భర్తీ ఇలా ఎన్నో పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో 80 శాతంకి పైగా పోలింగ్ జరిగిన గ్రామాలకు అభినందనలు తెలిపారు.ఈ మధ్య జూబ్లీహిల్స్ లో జరిగిన ఎన్నికల్లో సినీ యాక్టర్లు,మొత్తం అధికార యంత్రంగా కదిలిన అక్కడ ఇంత పోలింగ్ కాలేకపోయిందన్నారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రజాస్వామ్యం మీద విశ్వాసం తో ఓటింగ్ పెద్ద ఎత్తున తరలించారు.గ్రామాల్లో వృద్ధులు ఓటు వేస్తేనే ఉన్నట్టు లేకపోతే లేనట్టు అనే విధంగా వ్యవహరించారు.. అందుకే పెద్ద ఎత్తున ఓటింగ్ జరిగిందన్నారు. నియోజకవర్గంలో విద్య,వైద్యం,ఉపాధి కల్పన , వ్యవసాయం , టూరిజం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని,నిప్రజలు ప్రజా సమస్యల పై వచ్చిన స్థానిక సర్పంచ్ లు మీ స్థాయిలో పరిష్కారం చేసే విధంగా ఉండాలన్నారు,గెలిచిన సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు ,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం లోని అన్ని గ్రామాలను అభివృధి చేస్తామని,అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు కంది తిరుపతి రేడ్డి,దొంత సుధాకర్,బోయిని నిర్మల జయరాజ్, వైస్ చైర్మన్ బంక చందు, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, పార్టీ అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య, మంద ధర్మయ్య నూతన సర్పంచ్ లు వార్డు మెంబర్లు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**–కలెక్టర్ కార్యాలయ ఏవో రాజేశ్వర్ కు వినతి...**

**మంచిర్యాల, డిసెంబర్ 18 (మన వార్త ప్రతినిధి):**కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ఏవో రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని తెలిపారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ యక్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని, బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. బీసీల్లో రోస్టర్ విధానాన్ని అమలు చేసి ఎస్సీ, ఎస్టీ లాగే బ్యాక్లాగ్ పోస్టులు బీసీ వర్గాలకు వర్తింపచేయాలని, అత్యాచార నిరోధక చట్టాన్ని బీసీలకు సైతం వర్తింపచేయాలని, జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను అమలు చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, కాంట్రాక్టు పారిశ్రామిక రంగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, బిపి మండల్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, శాఖ పూరి భీమ్సేన్, వేముల అశోక్, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్న శంకరంపేట ఉప సర్పంచ్ గా భానుప్రసాద్ ఎన్నిక...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 18( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక రెండుసార్లు వాయిదా పడడంతో నేడు ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు గెలుపొందిన వార్డు సభ్యులకు నోటీసులను జారీ చేశారు ఉదయం 11 గంటలకు ఉపసర్పంచ్ ఎన్నిక ఉంటుందన్న విషయం తెలుసుకొని గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొని గ్రామంలో మాట్లాడిన తర్వాతే ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని క్యాంపు ఏర్పాటు చేసి ఎక్కడో ఉప సర్పంచ్ని ఎన్నుకొని ఇక్కడికి రావడం ఎందుకని గ్రామపంచాయతీ కార్యాలయ గేటుకు తాళం వేసి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులను శాంతింప చేసే ప్రయత్నం చేసిన ఆందోళనకారులు వినకపోవడంతో విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయారు విషయం తెలుసుకున్న అధికారులు ఉపసర్పంచ్ ఎన్నిక ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని గెలుపొందిన వార్డు సభ్యులకు నోటీసులను అందజేసి ఆర్డిఓ కార్యాలయంలో ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. ఉప సర్పంచ్ గా భాను ప్రసాద్ ఎన్నిక కావడంతో వెనుక ధ్రోపత్రాన్ని అధికారులు ఆయనకు అందజేశారు.

# పార్లమెంట్‌లో గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రలో చీకటి రోజు



**–పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ...**

**మంచిర్యాల, డిసెంబర్ 18 (మన వార్త ప్రతినిధి):**పార్లమెంట్‌లో గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రలో చీకటి రోజుగా భావిస్తున్నామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, పార్లమెంట్‌లో మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం గాంధీని చరిత్ర నుంచే చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. 1948లో గాడ్సే మహాత్మా గాంధీని శారీరకంగా హత్య చేశాడని, అయితే ఈ రోజు మోడీ ప్రభుత్వం ఆయన ఆలోచనలతో పాటు ఆయన పేరునే చంపే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. కోట్లాది పేదలకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం ఎంత మాత్రం సరికాదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం పేదల కోసం పనిచేయడం లేదని, మోడీ సర్కార్ కేవలం అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెడుతోందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అజెండాను దేశంపై బలవంతంగా అమలు చేస్తున్నారని, 2047లో వికసిత్ భారత్ లక్ష్యంగా కాకుండా, గాంధీ ముక్త భారత్ 2047 చేయాలనే ఉద్దేశంతోనే మోడీ ప్రభుత్వం ముందుకెళ్తోందని అన్నారు. గాంధీ ఆలోచనలు, విలువలు భారత ప్రజాస్వామ్యానికి పునాదులని, వాటిని ఎవరూ చెరిపివేయలేరని ఆయన స్పష్టం చేశారు.

# మంత్రి పొంగులేటి చేతుల మీదుగా చర్ల మండల సర్పంచుల సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, డిసెంబర్ 18: (మన వార్త ప్రతినిధి ).** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మరియు ఉప సర్పంచులను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం కొత్తగూడెం క్యాంపు కార్యాలయంలో నిర్వహించబడింది. చర్ల మండలానికి చెందిన మొత్తం 15 మంది సర్పంచులు, ఉప సర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం ద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేయాలని విజేతలకు సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి, అభివృద్ధి పథంలో గ్రామాల్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరుచూరి రవి, మండల నాయకులు చీమలమర్రి మురళి, పోలిన లంకరాజు, ఇర్ప వసంత్, కొసరాజు కుమార్ రాజా, పొట్రు బ్రహ్మానంద రెడ్డి, బోర పెద్ది రెడ్డి, ముమ్మినేని అరవింద్, గుండేపూడి సతీష్, మాత పండు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ–కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి



**–జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య...**

**మంచిర్యాల, డిసెంబర్ 18 (మన వార్త ప్రతినిధి):**జిల్లాలోని రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ–కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కింద ఈ కేవైసీ ప్రక్రియను రేషన్ కార్డు లబ్దిదారులకు తప్పనిసరి పూర్తి చేసుకోవాలని తెలిపారు. పారదర్శకతను నిర్ధారించడానికి, నకిలీని నిరోధించడానికి, సజావుగా సబ్సిడీ కేటాయింపును సులభతరం చేయడానికి ఈ కేవైసీ అవసరమని, జిల్లాలోని లబ్ధిదారులందరూ ఈ కేవైసీ చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు లబ్దిదారులను గుర్తించి, జిల్లాల్లో 100 శాతం ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.

# హుజూరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ హవా..

**–బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు...**

**జమ్మికుంట, డిసెంబర్ 18( మన వార్త ప్రతినిధి):**ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి తన సత్తాను చాటుకుందని,మెజార్టీ సర్పంచ్ స్థానాలు సాధించి మరోసారి బిజెపికి తిరుగు లేదని నిరూపించుకుందని బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ లు అన్నారు. జమ్మికుంట లో బీజేపీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు పెద్దఎత్తున ఘన విజయం సాధించారని,కొన్ని గ్రామాల్లో బీజేపీ మద్దతుతో కూడా సర్పంచులు గెలిచారని వారు తెలిపారు. ముఖ్యంగా ఈటల రాజేందర్ కు హుజురాబాద్ నియోజకవర్గంతో ఉన్న అనుబంధంతో ఆయన సపోర్ట్ చేసిన అభ్యర్థులను ప్రజలు అధిక స్థానాల్లో గెలిపించి ఆశీర్వదించారని, హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఎల్లప్పుడూ ఈటల రాజేందర్ కు అండగా, బీజేపి వైపు వుంటారణడానికి సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన తీర్పే నిదర్శనం అని బీజేపీ నాయకులు తెలిపారు. ఈటల రాజేందర్ పైన హుజూరాబాద్ నియోజక వర్గ ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిచిన సర్పంచులు గొప్పగా పనిచేయాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలు పనికట్టుకుని ఈటల రాజేందర్ పైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇవి ఎక్కువ రోజులు నడవవని వీటిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కొన్ని పత్రికలు, పెడ్ సోషల్ మీడియా సంస్థలు పని కట్టుకుని ఈటల రాజేందర్ పైన విష ప్రచారాలు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని, వాస్తవాలు తెలుసుకొని రాయాలని, అప్పుడే పత్రికల పట్ల ప్రజలకు విశ్వాసం కలుగుతుందని బీజేపీ నాయకులు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్,బీజేపీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, మహిళా మోర్చా నాయకురాలు రమా రెడ్డి, ఇటుకాల స్వరూప, శనిగరం సర్పంచ్ కొత్తపల్లి రాజు, గుండేడు సర్పంచ్ మేకల సుజాత రవి, భీంపల్లి ఉప సర్పంచ్ మునిగే రాజు, మౌటం వెంకటేష్ కొమ్ము అశోక్,పల్లపు రవి,మోతే స్వామి,రవిచెందర్ రెడ్డి,మోడెమ్ రాజు, ఉడుగుల రవి, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్ బొజ్జ శరత్,గోవింద రెడ్డి, పోడేటి అనిల్ పసునుటి శివ,బల్సుకూరి సురేష్,గుర్రపు పరశురామ్,నాగపూరి విజయ్,సమ్మిరెడ్డి,లల్లు తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే ఎన్నికలకు స్ఫూర్తినిచ్చిన చర్ల బి. ఆర్. ఎస్. నాయకత్వం




**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, డిసెంబర్ 18: (మన వార్త ప్రతినిధి ).** ఇటీవల ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల్లో చర్ల మండలంలోని 9 పంచాయతీలలో విజయాన్ని సాధించిన బిఆర్ఎస్ పార్టీ కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులను డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మరియు మానే రామకృష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమం మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాంప్రసాద్ మరియు రామకృష్ణ మాట్లాడుతూ, "ఈ విజయం ప్రతి కార్యకర్త కృషి ఫలితం. పార్టీ అన్నివిధాలుగా స్థానిక ప్రజా ప్రతినిధులకు అండగా ఉంటుంది. భవిష్యత్తు బిఆర్ఎస్ ప్రభుత్వ కాలమే అవుతుంది. కాబట్టి ఎవరు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు," అని తెలిపారు. నాయకులు మరింతగా మాట్లాడుతూ, అభివృద్ధి నిధులు ఎవరి దయ మీద ఆధారపడవని, అవి కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వస్తాయని స్పష్టం చేశారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా యువ నాయకత్వం చురుకుగా పాల్గొని, ఈ విజయ స్ఫూర్తితో మరింత మెజారిటీ స్థానాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కో–కన్వీనర్ నవోలు పవన్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, స్థానిక నాయకులు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచుల కు సన్మానం..



**జమ్మికుంట, డిసెంబర్ 18( మన వార్త ప్రతినిధి):**స్థానిక పంచాయితి ఎన్నికలలో సర్పంచ్ గా గెలిచిన అభ్యర్థులకి నిహుజురాబాద్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్,జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్,ఆకినపల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో ప్రశాంతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు ముగింపు



**భద్రాచలం, డిసెంబర్ 18. ( మన వార్త ప్రతినిధి ).**ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో మూడు దఫాలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, ఐ.ఏఎస్. తెలిపారు. ఏజెన్సీ మండలాల్లో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు, పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా శాంతియుత వాతావరణంలో సాగిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లు ఎన్నికల సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించడమే కాకుండా, సిబ్బంది కూడా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని రాహుల్ అభినందించారు. భద్రాచలం, ములకలపల్లి మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎన్నికల సిబ్బంది, గిరిజన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సూరారం ఉప సర్పంచ్ గా రానవోయిన మల్లేశం...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 18 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా రానబోయిన మల్లేశం ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు శ్రేయోభిలాషులు శాలువాలతో సన్మానించారు గ్రామ అభివృద్ధికి అందరి తోడ్పాటు తీసుకొని ముందుకు పోతామని సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి పరుస్తామని పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామస్తులు సైతం గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలని ఆయన కోరారు, ఉపసర్పంచ్ ఎన్నికకు సహకరించిన వారి అందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



**బెజ్జంకి, డిసెంబర్18( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో ఎన్నికల కోడ్ నిబంధనలో భాగంగా గుగ్గిళ్ల గ్రామ పంచాయితీ ఆవరణలో యువకులకు తగు సూచనలు చెసి,ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా టాపకాయలు,పెల్చిన వారి యొక్క వివరాలు నమోదు చేసుకొని,యువకులు రోడ్డుపై అడ్డలు పెడితే కేసు నమోదు చేస్తామని,అలాగే గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సౌజన్య హెచ్చరించారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకలకు ధగధగలాడుతున్న భద్రాద్రి

**–భక్తులరద్దీకి ముందస్తుగా ఏర్పాట్లుభద్రాచలంలో వైభవంగా ఏర్పాట్లు...**
**–ఆన్‌లైన్ టిక్కెట్లతో భక్తుల దర్శన సౌకర్యం...**

**భద్రాచలం, డిసెంబర్ 18:( మన వార్త ప్రతినిధి).**వైకుంఠ ఏకాదశి మహోత్సవం 2025 సందర్భంగా భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన పరిసరాలు ఆధ్యాత్మిక కాంతులతో ప్రకాశిస్తున్నాయి. దేవాలయ మండపాలు, వీధిదీపాలు, గోపురాలు, ప్రాకారాలు అన్ని విద్యుత్ దీపాల కాంతులతో మురిసిపోతున్నాయి. తోరణాలు, పుష్పాలంకరణలు, రంగవల్లులు ఆలయాన్ని మరింత



అందంగా తీర్చిదిద్దాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయాధికారులు ఆన్‌లైన్‌లో ప్రత్యేక సెక్టార్ టిక్కెట్లను ప్రవేశపెట్టారు. భక్తులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందస్తుగా నమోదు చేసుకొని వైకుంఠ ద్వారం దర్శనానికి టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. దీని ద్వారా భక్తులకు సమగ్రమైన దర్శన నదుపాయం కల్పించనున్నట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. అధికారుల సమాచారం ప్రకారం లక్షలాదికి పైగా భక్తులు రానున్నారు అని అంచనా వేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని విభాగాలవారీగా సెక్టార్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, భక్తుల గమనానికి ప్రత్యేక మార్గాలను గుర్తించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, త్రాగునీరు, వైద్యసేవలు, శానిటేషన్ వంటి అన్ని అంశాలపై ప్రణాళికలను పోలీసు శాఖ, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, ఇరిగేషన్ శాఖలు ఇతర అన్ని డిపార్ట్మెంట్ లు పరస్పర సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నాయి. భక్తులను ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక ఉల్లాసంలో ముంచెత్తనున్నాయి. భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా వైకుంఠ ఏకాదశి మహోత్సవాన్ని ఆరాధించేలా అన్ని చర్యలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## సొంత నిధులతో గ్రామానికి 10 గుంటల భూమి కొనుగోలు చేసిన సర్పంచ్: రడం లక్ష్మి



**ఇల్లంతకుంట,డిసెంబర్ 18 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లె గ్రామంలో రెండో విడత స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్‌గా రడం లక్ష్మి ఘన విజయం సాధించారు.ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం తన సొంత నిధులతో 10 గుంటల భూమిని కొనుగోలు చేస్తానని ఇచ్చిన హామీని ఆమె నెరవేర్చారు.గురువారం గ్రామంలో 10 గుంటల భూమిని కొనుగోలు చేసి,గ్రామ ప్రజల సమక్షంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం జేసీబీ సహాయంతో ఆ స్థలాన్ని శుభ్రం చేశారు.ఈ భూమిలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనంతో పాటు విద్యార్థుల కోసం గ్రంథాలయం,యువకుల కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు."ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి కుమారుడు ప్రవీణ్ మాట్లాడుతూ,గత ఐదేళ్లుగా గ్రామంలో సర్పంచ్ లేకపోవడం,గ్రామ పరిపాలనలో లోపాల కారణంగా గొల్లపల్లె అభివృద్ధిలో వెనుకబడిందన్నారు.ప్రస్తుతం స్థానిక ఎన్నికల ద్వారా గ్రామానికి నూతన పాలన వచ్చిందని,స్థానిక ప్రభుత్వ సహకారంతో గొల్లపల్లెను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు". ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒరుపుల లక్ష్మణ్,వార్డ్ మెంబర్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్ నువ్వు చేస్తే సంసారం వేరొకరు చేస్తే వ్యభిచారమా

**కల్వకుర్తి. డిసెంబర్ 18. మన వార్త ప్రతినిధి**




– తలకొండపల్లి మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి...
– ఉప్పల వెంకటేష్ నీ మాటలు వెనుకకు తీసుకో లేకపోతే ప్రజలే నీకు బుద్ధి చెప్తారు...
– కాంగ్రెస్ పార్టీనాయకత్వంలో రెండు సంవత్సరాల తర్వాత పడకల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...

తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో స్థానిక ఎలక్షన్ లో 90 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించిన దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి. గెలుపు గురించి మతిభ్రమించి మాట్లాడిన తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పడకల్ గ్రామంలో దోకూరి వారు దోచుకొని తింటారు అన్న మాటలను వెనక్కి తీసుకోవాలని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తలకొండపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా గెలిచారు. సర్పంచ్ ఎలక్షన్ లో మీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు నువ్వు డబ్బులు వెదజల్లి వారిని గెలిపించావని తలకొండపల్లి మండల ప్రజలు కోడై కోస్తున్నారు.అలా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు కూడా తలకొండపల్లిలో నువ్వు డబ్బులు పెట్టి గెలిచావ్ అని చెప్పలేదు కదా.తలకొండపల్లి లో పూటకు ఒక పార్టీ మారే వ్యక్తివి నీవు నీకు పడకల్ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత నీకు లేదు.ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్న తలకొండపల్లి మండలంలో నేను చేస్తున్న సేవలను గుర్తించి నాకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా బాధ్యతలు ఇచ్చింది.ఉప్పల వెంకటేష్ నీలాగా నేను పార్టీలు మారలేదు.పడకల్ గ్రామం మంచి చేయాలని ఏకైక సంకల్పం తో నా భార్య దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి పోటీ చేయడం పడకల్ గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి గెలిపించడం జరిగింది.ప్రజా తీర్పును కాదనే హక్కు ఎవరికి లేదు ఉప్పల వెంకటేష్.అలా ప్రజల తీర్పును నువ్వు అవమానిస్తున్నావు అంటే రాజ్యాంగాన్ని కూడా అవమానించినట్టే మంచిగా రాసి పెట్టుకో రెండు సంవత్సరాల తర్వాత పడకల్ గ్రామానికి పడకల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా వచ్చి చూడు. తలకొండపల్లి మండలంలో ప్రతి ఒక్కరికి తెలుసు ఎవరిని ఎవరు దోచుకున్నారు.కాంగ్రెస్ పార్టీ పడకల్ గ్రామ సర్పంచ్ గా గెలిచారని గెలుపుని నువ్వు తట్టుకోలేక అహంకార ధోరణితో పడకల్ గ్రామ అభ్యర్థిని వెనుక పెట్టుకుని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం పద్ధతి కాదు నీ పద్ధతి మార్చుకో మళ్ళీ చెప్తున్నాను. డేటు టైము రాసుకో రెండు సంవత్సరాల తర్వాత పడకల్ గ్రామానికి రా అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి మీడియా మిత్రులకు తెలియజేయడం జరిగింది.

## భద్రాచలం బ్రిడ్జి సెంటర్లో ధర్నా -హత్య నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్



**భద్రాచలం, డిసెంబరు 18 (మన వార్త ప్రతినిధి):**భద్రాచలం బ్రిడ్జి సెంటర్ ప్రధాన రహదారిపై గురువారం ఉదయం ఉద్రిక్తత నెలకొంది. నిన్న రవివర్మ అనే వ్యక్తిని మద్యం దుకాణం ఎదుట దారుణంగా హత్య చేసిన ఘటనపై ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, బంధుమిత్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టారు. నిందితులను కఠినంగా శిక్షించి ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు. రవివర్మకు న్యాయం చేయాలని, దోషులను వెంటనే పట్టుకుని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ధర్నా కారణంగా రహదారి కొంతసమయం పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం భద్రాచలం ఏఎస్పీ మరియు ఎమ్మెల్యేతో బాధిత కుటుంబ సభ్యులు చర్చించారు. అధికారులు నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంఅందజేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి. డిసెంబర్ 18 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన భూషమోని లక్ష్మమ్మ 18.12.2025 నాడు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.డిప్యూటీ సర్పంచ్ చిల్కం ఆంజనేయులు ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డొకోరి ప్రభాకర్ రెడ్డి వెంటనే స్పందించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తక్షణసాయంగా 3000మూడువేల రూపాయలుఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ డిప్యూటీ సర్పంచ్ చిల్కం ఆంజనేయులు , బయ్య ఇస్తరి.మాదిగాట్ల యాదయ్య . వార్డు సభ్యులుభూషమోనిచంద్రమౌలి .బయ్య గౌరయ్యా.బయ్య రవికుమార్. తుడుం భాస్కర్ .మాదిగాట్ల నెహ్రూ బాబు .మాదిగాట్ల రామస్వామి. తవిటి నిరంజన్. భూషమోని నిరంజన్. కొత్తూరు చెన్నయ్య. బయ్య రామస్వామి.గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అనిత కృష్ణా రెడ్డి కి ఘన సన్మానం..



**జమ్మికుంట, డిసెంబర్ 18( మన వార్త ప్రతినిధి):**స్థానిక పంచాయితి ఎన్నికలలో హుజూరాబాద్ మండలం వెంకట్రావ్ పల్లి సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి పత్తి అనిత కృష్ణా రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందగా నాయకులు గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, సజ్జా,విష్ణు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్ కు సన్మానం..



**జమ్మికుంట, డిసెంబర్ 18( మన వార్త ప్రతినిధి):**హుజరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలం నిమాచనపెల్లి గ్రామ ఉప సర్పంచిగా ఎన్నికైన ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దొంతర వీణ రమేష్ యాదవ్ ను గురువారం ఓబీసీల ప్రధాన కార్యదర్శి రాజేందర్, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, రామిడి సురేందర్ రెడ్డి, పొనగంటి రవికుమార్, సిరియాల విజయ్, దయ్యాల ప్రభాకర్, పొనగంటి సతీష్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## సంకెపల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులను సన్మానించిన మాల ఐక్యవేదిక జిల్లా నాయకులు



**వేములవాడ డిసెంబర్ 18 (మన వార్త)**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ పండుగ శంకర్, రెండవ వార్డు సభ్యుడిగా ఎన్నికైన పండుగ పర్శరాములను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు బాధ్యతగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని. మాల ఐక్యవేదిక జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నూతన ప్రజాప్రతినిధులను సన్మానించడం చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మూలే కిషోర్, మాలల ఐక్యవేదిక కన్వీనర్ తుంగ శివరాజ్, కో-కన్వీనర్ జక్కుల యాదగిరి, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు వంకాల మహేశ్వర్, ఉపాధ్యక్షుడు పండుగ నిరంజన్, మాజీ ఎంపీటీసీ పండుగ ప్రమీల, వీరేందర్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పండుగ సుమన్, మాజీ అధ్యక్షుడు పండుగ నర్సింహా స్వామి, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సభ్యుడు పండుగ అంజయ్య, అంబేద్కర్ ఆదర్శ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆరేపల్లె సర్పంచ్ ఉపసర్పంచ్‌కు తాళ్లలపల్లె నాయకుల సన్మానం



**ఇల్లంతకుంట, డిసెంబర్ 18 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని ఆరేపల్లె గ్రామంలో రెండో విడత స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ మరిజ మోహన్ రావు,ఉప సర్పంచ్ భూమి రెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా తాళ్లలపల్లె గ్రామ నాయకులు నూనె శ్రీనివాస్ యాదవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సర్పంచ్,ఉప సర్పంచ్‌లను శాలువాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నల్ దాస్,క్రాంతి,కిరణ్,పొట్ల అంజయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు..



**జమ్మికుంట, డిసెంబర్ 18( మన వార్త ప్రతినిధి):**ధనుర్మాసం సందర్భంగా పట్టణంలోని వెంకటాద్రి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు.ధనుర్మాసం మూడవరోజు పూజల్లో ప్రధానంగా గోదాదేవి అమ్మవారికి శ్రీ మహావిష్ణువుకు బ్రహ్మ ముహూర్తంలో (సూర్యోదయానికి ముందు)తిరుప్పావై పాశురాలతో పూజలు చేశారు.భక్తులు పాల్గొన్నారు.

## అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిది మన వార్త దినపత్రిక...



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 18, ( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామం విద్యానగర్ కాలనీకి చెందిన సిద్దిపేట జిల్లా ఇన్చార్జి విజయ్ కుమార్ నిమన వార్తాపత్రిక ను డిపిఆర్ఓ చేతుల మీదుగా జిల్లాలో ప్రారంభించారు. ఈ సందర్బంగా మన వార్తాపత్రిక గురించి తెలపడం జరిగింది. అనంతరం డిపిఆర్ఓ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రజలకు,ప్రభుత్వాలకు, అధికారులకు వారిదిగా నిలుస్తున్నవి పత్రికలు అని అన్నారు.ఈ పత్రిక రంగంలో అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిది మన వార్త దినపత్రిక అన్నారు. ప్రజలకు, అధికారులకు సారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుంటుంది అన్నారు.రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పత్రిక ముందుకు పోవాలని డిపిఆర్ఓ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.

## శాంతిభద్రతల్లో ఏమాత్రం ఉపేక్ష లేదు: సీఎం చంద్రబాబు



**అమరావతి :** రాష్ట్రంలో పోలీసింగ్ అంటే నేరస్థుల్లో భయం కలగాలని, శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించిన సీఎం, కొన్ని జిల్లాల్లో నేరాల సంఖ్య పెరుగుతున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా క్రైమ్ రేట్ మొత్తం మీద తగ్గినా, కొన్ని జిల్లాల్లో ఆందోళనకరంగా పెరగడానికి గల కారణాలను క్షుణ్ణంగా విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు.నిఅన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో నేరాలు ఎందుకు పెరిగాయో లోతుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అలాగే కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా నమోదవుతున్న కారణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లాల మధ్య నేరాల రేటులో ఉన్న వ్యత్యాసాలను నిర్లక్ష్యం చేయకుండా, పరిస్థితులను క్షేత్రస్థాయిలో చక్కదిద్దాలని, శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యం అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గతంతో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా నేరాల రేటు 5.5 శాతం తగ్గిందని, ముఖ్యంగా మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో నేరాలు స్పష్టంగా తగ్గినా, కొన్ని జిల్లాల్లో వేర్వేరు కారణాలతో క్రైమ్ ట్రెండ్ పెరుగుతోందని చెప్పారు. అన్నమయ్య జిల్లాలో వలస కూలీల కారణంగా కొన్ని నేరాలు జరుగుతున్నట్లు డీజీపీ వివరించారు. రాష్ట్రంలో డిటెక్షన్ రేటు 56 శాతం, రికవరీ రేటు 55 శాతంగా ఉందని తెలిపారు.నివిజయవాడ సీపీ రాజశేఖర బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ, టెక్నాలజీ వినియోగంతో నేరాలను అదుపు చేస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో మంచి ఫలితాలు వచ్చాయని వివరించారు. నగరంలో కమ్యూనిటీ సహకారంతో 10 వేల సీసీ కెమెరాలతో డ్యాష్‌బోర్డు ఏర్పాటు చేశామని, ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించి పట్టుకుంటున్నామని తెలిపారు. మొత్తంగా కొన్ని జిల్లాల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, ప్రజలకు భద్రతాభావం కలిగేలా పోలీసు యంత్రాంగం మరింత కఠినంగా, సమర్థంగా పనిచేయాలని గట్టిగా సూచించారు.

## ఐబొమ్మ నిర్వాహకుడు రవి విచారణలో సంచలన నిజాలు

**హైదరాబాద్:** ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు రవి కేసు విచారణలో రోజుకో సంచలన విషయం వెలుగులోకి వస్తోంది. సైబర్ క్రైమ్ పోలీసుల విచారణలో రవి తన పైరసీ వ్యాపారానికి సంబంధించిన కీలక వివరాలను వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. కొత్త సినిమాల పైరసీ ప్రింట్లను టెలిగ్రామ్ ఛానళ్ల ద్వారా విక్రయిస్తూ అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేసినట్లు అతడు ఒప్పుకున్నాడు.నిసాధారణ థియేటర్ ప్రింట్లకే పరిమితం కాకుండా, ఏకంగా క్యూబ్ నెట్‌వర్క్, శాటిలైట్ లింక్‌లను హ్యాక్ చేసి సినిమాలను హెచ్‌డీ ఫార్మాట్‌లో రికార్డు చేసినట్లు రవి తెలిపినట్టు సమాచారం. ఈ విధంగా పొందిన పైరసీ కంటెంట్‌ను విక్రయించేందుకు 'హెచ్‌డీ హబ్' పేరుతో ప్రత్యేక టెలిగ్రామ్ ఛానల్‌ను నిర్వహించినట్లు వెల్లడించాడు. ఆ ఛానల్‌లో పైరసీ లింకులు అప్‌లోడ్ చేసి, ఒక్కో లింక్‌కు 100 నుంచి 300 డాలర్ల వరకు వసూలు చేసినట్లు విచారణలో తేలింది.నిముఖ్యంగా 'హిట్-3', 'కిష్కిందపురి' వంటి తాజా సినిమాలను శాటిలైట్ లింక్ ద్వారా పైరసీ చేసినట్లు రవి అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో మరెవరి పాత్ర ఉందన్న కోణంలోనూ విచారణ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. పైరసీ ద్వారా వచ్చిన ఆదాయ మార్గాలు, లావాదేవీలపై సైతం ఆరా తీస్తున్నట్లు సమాచారం.నిఈ నేపథ్యంలో మూడు వేర్వేరు కేసుల్లో విచారణ నిమిత్తం నాంపల్లి కోర్టు ఇమ్మడి రవికి 12 రోజుల పోలీస్ కస్టడీకి అనుమతి ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు గురువారం సైబర్ క్రైమ్ పోలీసులు చంచల్‌గూడ జైలు నుంచి అతడిని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. సినిమా పరిశ్రమను కుదిపేస్తున్న ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు.




## ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి భారీ ఊపిరి




**విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా కీలక అడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం మేరకు 2026 ఫిబ్రవరి 13, 14 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మక టూరిజం మార్ట్ నిర్వహించనున్నారు.నిఈ టూరిజం మార్ట్‌లో బిజినెస్ టు బిజినెస్ సమావేశాలు, పర్యాటక గమ్యస్థానాల ప్రదర్శనలు, నిపుణుల ప్యానల్ చర్చలు, ఫ్యామిలరైజేషన్ టూర్స్ వంటి విస్తృత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఇండస్ట్రీ ప్రతినిధులు పాల్గొని ఆంధ్రప్రదేశ్ పర్యాటక అవకాశాలపై అవగాహన పొందనున్నారు.నిప్రకృతి సౌందర్యం, బీచ్ టూరిజం, ఆధ్యాత్మిక కేంద్రాలు, వారసత్వ ప్రదేశాలు, అడ్వెంచర్ టూరిజం వంటి విభిన్న పర్యాటక అవకాశాలను ఈ మార్ట్ ద్వారా దేశం మొత్తం కాకుండా అంతర్జాతీయ మార్కెట్లకు కూడా చేరవేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా విశాఖపట్నాన్ని పర్యాటక రంగానికి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దాలన్న దిశగా ఈ కార్యక్రమం కీలకంగా మారనుంది.నిఈ టూరిజం మార్ట్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, పర్యాటకుల రాక పెరగడంతో పాటు, హోటళ్లు, ట్రావెల్, రవాణా, హస్తకళలు వంటి అనుబంధ రంగాలకు భారీగా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ వేదికగా జరిగే ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని కొత్త దశకు తీసుకెళ్లే మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్: వైఎస్ జగన్



**అమరావతి:** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పబ్లిక్□ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించినట్లు ఆయన తెలిపారు.నిగవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన వైఎస్ జగన్, చంద్రబాబు ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ, రైతులను మోసం చేస్తూ, ఇప్పుడు పేదల వైద్య విద్యను కూడా దూరం చేయాలన్న ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఒక్కో మెడికల్ కాలేజీకి ఏటా రూ.120 కోట్ల మేర జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తూ, నిర్వహణను మాత్రం ప్రైవేటు చేతుల్లో పెట్టడం భారీ కుంభకోణమని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.నిఈ ప్రైవేటీకరణ విధానం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఉద్దేశమే సామాన్యులకు నాణ్యమైన వైద్య విద్య అందించడమని, అలాంటి వ్యవస్థను నిర్వీర్యం చేయడం ప్రజా వ్యతిరేక చర్యగా అభివర్ణించారు.నిఇదే సందర్భంలో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలతో సమావేశమైన వైఎస్ జగన్, కేవలం రెండు నెలల్లో కోటి నాలుగు లక్షలకు పైగా సంతకాలు సేకరించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఇది పూర్తిగా ప్రజల నుంచి పుట్టిన ఉద్యమమని, పార్టీ శ్రేణుల కృషితో ప్రజా ఉద్యమంగా మారిందని అభినందించారు. సుమారు 40 మంది పార్టీ నాయకులతో కలిసి గవర్నర్‌ను కలిసినట్లు తెలిపారు. పేదల హక్కులను కాపాడే వరకు ఈ పోరాటం ఆగదని వైఎస్సార్‌సీపీ స్పష్టం చేసింది.



## నెల్లూరులో పారిశ్రామిక జోరుడ 11 భారీ ప్రాజెక్టులతో జిల్లా ఆర్థిక రూపాంతరం




**నెల్లూరు :**నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా వేగంగా ముందుకు సాగుతోంది. జిల్లాలో 11 ప్రధాన పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుండటంతో, ఆర్థిక అభివృద్ధిలో కొత్త దశ ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టుల ద్వారా పెట్టుబడులు పెరగడమే కాకుండా, స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా విస్తృతంగా అందనున్నాయి.నికావలి ప్రాంతం త్వరలోనే పూర్తిస్థాయి పారిశ్రామిక టౌన్‌షిప్‌గా రూపాంతరం చెందనుంది. రామాయపట్నం పోర్టు అభివృద్ధి ఈ ప్రాంతానికి కీలక బలంగా మారనుండగా, పరిశ్రమలకు అవసరమైన లాజిస్టిక్స్ సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. పోర్టుతో అనుసంధానమైన పరిశ్రమలు నెల్లూరు తీరప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా నిలబెట్టనున్నాయి.నిఇండోసోల్ సోలార్ ప్రాజెక్టు ద్వారా పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెరగనున్నాయి. స్వచ్ఛ శక్తి ఉత్పత్తికి ఇది దోహదపడడమే కాకుండా, గ్రీన్ ఇండస్ట్రియల్ అభివృద్ధికి నెల్లూరు జిల్లాను ఆదర్శంగా మార్చనుంది. విద్యుత్ లభ్యత పెరగడం వల్ల ఇతర పరిశ్రమల స్థాపనకూ అనుకూల వాతావరణం ఏర్పడనుంది.నిబీపీసీఎల్ వంటి ప్రధాన పెట్రోలియం ప్రాజెక్టులు కూడా జిల్లాలో పారిశ్రామిక వృద్ధికి దోహదపడనున్నాయి. ఈ ప్రాజెక్టుల సమిష్టి ప్రభావంతో నెల్లూరు జిల్లా రాష్ట్రంలోనే కీలక పారిశ్రామిక కేంద్రంగా ఎదగనుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## ఎంఎన్‌రేగా పేరు మార్పు స్వతంత్ర భారత చరిత్రలో
# చీకటి రోజు: వైఎస్ షర్మిల




**న్యూఢిల్లీ,** ఎంఎన్‌రేగా పథకం పేరును మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇది స్వతంత్ర భారత చరిత్రలోనే అత్యంత చీకటి రోజుగా మిగిలిపోతుందని ఆమె విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు, ఆయన ఆశయాలు, ఆదర్శాలను అవమానించే చర్యగా ఈ నిర్ణయం నిలుస్తుందని పేర్కొన్నారు.నిపేదలకు ఉపాధి కల్పించి, ఆత్మగౌరవంతో జీవించే అవకాశాన్ని ఇచ్చిన ఎంఎన్‌రేగా కేవలం ఒక పథకం మాత్రమే కాదని, గ్రామ స్వరాజ్, స్వావలంబన, వికేంద్రీకృత పాలన వంటి గాంధీ సిద్ధాంతాలకు ప్రతీక అని వైఎస్ షర్మిల అన్నారు. అలాంటి చారిత్రక పథకంపై పేరు మార్పు చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం గాంధీ విలువలను పూర్తిగా విస్మరించిందని ఆమె ఆరోపించారు.నిగ్రామాల్లో ప్రజలు తమ శ్రమతో జీవించాలన్న గాంధీ కలను సాకారం చేయడానికే ఈ పథకం తీసుకువచ్చారని, నేడు దానిని బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని షర్మిల వ్యాఖ్యానించారు. గ్రామ స్వయం సమృద్ధిని దెబ్బతీయడం, ప్రజలను మళ్లీ వలస బాట పట్టించే విధానాలే ఈ నిర్ణయం వెనుక ఉన్నాయని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్య విలువలపై, ప్రజల మనోభావాలపై దాడిగా అభివర్ణించారు.నిఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఎంఎన్‌రేగా అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేసిన వైఎస్ షర్మిల, ఇలాంటి కీలక అంశంపై ఇతర రాజకీయ పార్టీలు మౌనం వహించడం వారి రాజకీయ విలువల పతనాన్ని చూపుతోందని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని, ప్రజల గొంతుకగా మారి కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో రెండు భారీ థీమ్ పార్కుల ప్రతిపాదనలు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా రెండు ప్రధాన థీమ్ పార్కుల ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి. దేశంలో పేరుగాంచిన వండర్లా, ఇమాజికా వరల్డ్ సంస్థలు రాష్ట్రంలో ప్రపంచ స్థాయి వినోద కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపడం విశేషంగా మారింది. ఈ ప్రతిపాదనలు రాష్ట్రానికి పెట్టుబడులు, పర్యాటక రాకడ పెంచే అవకాశంగా భావిస్తున్నారు. విశాఖపట్నంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో వండర్లా థీమ్ పార్క్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఆధునిక రైడ్స్, కుటుంబ వినోద సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాల మౌలిక వసతులతో ఈ పార్క్‌ను అభివృద్ధి చేయనున్నట్లు సమాచారం. సముద్ర తీర పర్యాటకంతో పాటు ఈ ప్రాజెక్ట్ విశాఖను ప్రధాన టూరిజం హబ్‌గా నిలబెట్టనుందని అంచనా వేస్తున్నారు.నిఇక తిరుపతిలో 20 ఎకరాల విస్తీర్ణంలో ప్రీమియం ఇమాజికా వరల్డ్ థీమ్ పార్క్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన వచ్చింది. దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకులకు వినోద అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించనున్నారు. తిరుపతి పర్యటనను ఆధ్యాత్మికంతో పాటు వినోద పర్యటనగా మార్చే దిశగా ఇది కీలకంగా మారనుంది.నిఈ రెండు థీమ్ పార్కుల ద్వారా పర్యాటక రంగంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయని అధికారులు భావిస్తున్నారు. నిర్మాణం నుంచి నిర్వహణ వరకు స్థానికులకు ఉద్యోగాలు, అనుబంధ రంగాలకు ఆదాయం పెరుగుతుందని అంచనా. పెట్టుబడులకు అనుకూల విధానాలతో ఆంధ్రప్రదేశ్‌ను ఆకర్షణీయ గమ్యంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## ఏజీఐసీఎల్ ఎండీగా ఎస్వీఆర్ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ



**అమరావతి,** రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్వీఆర్ శ్రీనివాస్ (1989 బ్యాచ్) అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బుధవారం అమరావతిలోని ఏపీ సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.నిమెగా మౌలిక వసతుల అభివృద్ధి, పట్టణ ప్రణాళిక, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) ప్రాజెక్టుల అమల్లో ఎస్వీఆర్ శ్రీనివాస్‌కు విస్తృత అనుభవం ఉంది. దేశవ్యాప్తంగా పలు కీలక ప్రాజెక్టుల రూపకల్పన, అమలులో ఆయన కీలక పాత్ర పోషించినట్లు అధికారులు తెలిపారు.నిముఖ్యంగా ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్ (అటల్ సేతు) వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల విజయవంతమైన అమలులో ఎస్వీఆర్ శ్రీనివాస్ పాత్ర ప్రస్తావనీయమని పేర్కొన్నారు. ఇలాంటి అనుభవం అమరావతి అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడ్డాయి.నిఅమరావతి నగరాభివృద్ధి, మౌలిక వసతుల నిర్మాణం, పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా ఏజీఐసీఎల్ కీలకంగా పనిచేస్తున్న నేపథ్యంలో, ఎస్వీఆర్ శ్రీనివాస్ నాయకత్వంలో సంస్థ మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## నష్టాల్లో సూచీలు మీషో షేరు దూకుడు..





**ముంబై** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాల్లో కొనసాగుతున్నప్పటికీ, తాజాగా లిస్టైన మీషో లిమిటెడ్ షేరు మాత్రం ఇందుకు భిన్నంగా దూసుకుపోతోంది. అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్, నిఫ్టీ పడిపోతున్న వేళ, మీషో షేరు ఒక్కటే ఇన్వెస్టర్లకు లాభాల పంట పండిస్తోంది. ఇవాళ్టి ట్రేడింగ్‌లో ఈ షేరు ఏకంగా 16 శాతం పెరిగి ఆల్ టైమ్ గరిష్ఠాన్ని తాకింది.నిఇంట్రాడే ట్రేడింగ్‌లో మీషో షేరు రూ. 254.40 స్థాయికి చేరుకుని కొత్త రికార్డు నెలకొల్పింది. డిసెంబర్ 10న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అయిన ఈ కంపెనీ, కేవలం 7 ట్రేడింగ్ రోజుల్లోనే 130 శాతానికి పైగా లాభాన్ని అందించింది. ఐపీఓ ఇష్యూ ధర రూ. 111గా ఉండగా, ఎన్ఎస్ఈలో 46 శాతం ప్రీమియంతో రూ. 162.50 వద్ద లిస్టింగ్ అయింది. అప్పటి నుంచి వరుసగా అప్పర్ సర్క్యూట్లతో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తోంది.నిఈ ఐపీఓకు మార్కెట్‌లో అనూహ్య స్పందన లభించింది. మొత్తం ఇష్యూ 79 రెట్లకు పైగా సబ్‌స్క్రైబ్ కావడం విశేషం. తాజాగా వచ్చిన లాభాలతో మీషో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1.05 లక్షల కోట్లను దాటింది. పలు బ్రోకరేజీ సంస్థలు ఈ స్టాక్‌పై పాజిటివ్ అంచనాలు వ్యక్తం చేస్తూ టార్గెట్ ధరను పెంచడంతో కొనుగోళ్లకు మరింత మద్దతు లభిస్తోంది.నిఇదిలా ఉండగా, గురువారం మధ్యాహ్నం 3 గంటల సమయానికి సెన్సెక్స్ సుమారు 150 పాయింట్ల నష్టంతో 84,400 స్థాయిలో, నిఫ్టీ సుమారు 30 పాయింట్ల నష్టంతో 25,800 దిగువన ట్రేడవుతున్నాయి. మార్కెట్లు బలహీనంగా ఉన్నా, మీషో షేరు మాత్రం దూకుడు కొనసాగించడం ఇన్వెస్టర్లలో ఆసక్తిని మరింత పెంచుతోంది.

## ఈపీఎఫ్ఓ నుంచి యజమానులకు భారీ ఊరట..




**న్యూఢిల్లీ** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓ సంస్థల యజమానులకు కీలకమైన గుడ్ న్యూస్ అందించింది. గతంలో వివిధ కారణాల వల్ల తమ ఉద్యోగులను ప్రావిడెంట్ ఫండ్ పరిధిలోకి తీసుకురాలేని యజమానుల కోసం 'ఎంప్లాయిస్ ఎన్‌రోల్‌మెంట్ స్కీమ్□2025' పేరుతో ప్రత్యేక పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హులైన ఉద్యోగులను స్వచ్ఛందంగా పీఎఫ్ ఖాతాలో నమోదు చేసుకునేందుకు యజమానులకు ఆరు నెలల సమయాన్ని కల్పించింది.నిఈఈఎస్□2025 పథకం 2025 నవంబర్ నుంచి ఆరు నెలల పాటు అమల్లో ఉంటుందని ఈపీఎఫ్ఓ స్పష్టం చేసింది. 2017 జూలై 1 నుంచి 2025 అక్టోబర్ 31 మధ్యకాలంలో పీఎఫ్ పరిధిలోకి రాని ఉద్యోగులకు ఈ పథకం వర్తిస్తుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని యజమానులు తమ సంస్థల్లో పనిచేసిన ఉద్యోగులను పీఎఫ్‌లో చేర్చడంతో పాటు, పెండింగ్ బకాయిలను కూడా సులభంగా చెల్లించవచ్చని ఈపీఎఫ్ఓ తెలిపింది.నిఈ పథకం కింద యజమానులకు భారీ ఊరట కల్పించారు. గతంలో ఉద్యోగి వాటాను జీతం నుంచి మినహాయించని పరిస్థితుల్లోనూ, యజమాని కేవలం తన వాటా, వర్తించే వడ్డీ, పరిపాలనా ఛార్జీలతో పాటు నామమాత్రంగా రూ. 100 జరిమానా చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. దీంతో భారీ జరిమానాలు, కఠిన చర్యల భయంలేకుండా పాత తప్పిదాలను సరిదిద్దుకునే అవకాశం లభించింది.నిఇప్పటికే విచారణ ఎదుర్కొంటున్న సంస్థలు కూడా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని ఈపీఎఫ్ఓ పేర్కొంది. 'అందరికీ సామాజిక భద్రత' అనే జాతీయ లక్ష్యాన్ని సాధించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ పథకంపై యజమానుల్లో అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, ఎస్ఎంఎస్‌లు, ఈ-మెయిల్స్ ద్వారా పూర్తి సమాచారాన్ని అందిస్తామని ఈపీఎఫ్ఓ తెలియజేసింది.

## రైళ్లలో లగేజీపై కఠిన నిబంధనలు




**న్యూఢిల్లీ** రైలులో ప్రయాణించే వారికి భారత రైల్వే కీలక హెచ్చరిక జారీ చేసింది. నిర్దేశించిన పరిమితికి మించి లగేజీ తీసుకెళ్తే ఇకపై తప్పనిసరిగా అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ వివరాలు వెల్లడించారు. విమాన ప్రయాణానికి ఉన్నట్లే రైలు ప్రయాణంలోనూ సామాను నిబంధనలను కఠినంగా అమలు చేయాలని రైల్వే నిర్ణయించింది.నిరైల్వే నిబంధనల ప్రకారం ప్రతి ప్రయాణికుడికి వారి ప్రయాణ తరగతిని బట్టి ఒక నిర్దిష్ట బరువు వరకు ఉచిత లగేజీ అనుమతి ఉంటుంది. ఈ పరిమితిని మించితే అదనపు ఛార్జీలు తప్పవు. రెండవ తరగతి ప్రయాణికులు ఉచితంగా 35 కిలోల వరకు లగేజీ తీసుకెళ్లవచ్చు. అవసరమైతే 70 కిలోల వరకు తీసుకెళ్లేందుకు అనుమతి ఉన్నప్పటికీ అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రయాణికులకు ఉచితంగా 40 కిలోల వరకు అనుమతి ఉంది. వారు గరిష్టంగా 80 కిలోల వరకు లగేజీ తీసుకెళ్లవచ్చు కానీ అదనపు ఛార్జీలు వర్తిస్తాయి.నిఏసీ 3-టైర్, చైర్ కార్ వంటి కోచ్‌లలో ప్రయాణించే వారికి లగేజీ విషయంలో మరింత కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయి. ఈ తరగతుల్లో గరిష్టంగా 40 కిలోల వరకు మాత్రమే లగేజీ తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. ఈ పరిమితిని మించిన లగేజీని నిబంధనల ప్రకారం అనుమతించరు. అదనపు లగేజీ ప్రయాణికుల సౌకర్యానికి ఆటంకం కలిగించడమే కాకుండా భద్రత, పారిశుద్ధ్య సమస్యలకు కారణమవుతుందని రైల్వే అధికారులు పేర్కొంటున్నారు.నిభారీ లగేజీ కోచ్‌ల కదలికకు ఆటంకం కలిగించడం, ప్రమాదాల ముప్పును పెంచడం వంటి అంశాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే వివరణ ఇచ్చింది. అందువల్ల ప్రయాణికులు రైలు ప్రయాణానికి ముందు తమ లగేజీ బరువు నిబంధనలకు అనుగుణంగా ఉందో లేదో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని రైల్వే సూచించింది. పరిమితికి మించిన లగేజీ ఉంటే ముందుగానే బుక్ చేసుకోవాలని, లేదంటే ప్రయాణ సమయంలో అదనపు ఛార్జీలకు సిద్ధంగా ఉండాలని తెలిపింది.

## జనవరి నుంచి ఎంజీ కార్లకు ధరల షాక్



**హైదరాబాద్** ఎంజీ కారు కొనాలనుకుంటున్న వినియోగదారులకు కొత్త ఏడాది మొదట్లోనే షాక్ తగలనుంది. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తమ వాహనాల ధరలను పెంచుతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. జనవరి 1 నుంచి అన్ని ఎంజీ మోడళ్ల ధరలు మోడల్‌ను బట్టి గరిష్టంగా 2 శాతం వరకు పెరుగుతాయని కంపెనీ వెల్లడించింది.నిముడిసరుకుల ధరలు పెరగడం, తయారీ వ్యయాలు అధికమవడం, అంతర్జాతీయ మార్కెట్లలో ఏర్పడిన స్థూల ఆర్థిక పరిస్థితుల ప్రభావం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎంజీ మోటార్ తెలిపింది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఎంజీ హెక్టర్, జడ్ఎస్ ఈవీ, గ్లోస్టర్, ఆస్టర్, కామెట్, విండ్సర్ వంటి అన్ని మోడళ్లపై ఈ ధరల పెంపు ప్రభావం చూపనుంది. అయితే ప్రతి మోడల్, వేరియంట్‌కు ధర పెరుగుదల ఒకేలా ఉండదని, స్వల్ప తేడాలు ఉంటాయని కంపెనీ స్పష్టం చేసింది.నికొత్త ఏడాది ప్రారంభంలో వాహనాల ధరలను సవరించడం ఆటోమొబైల్ రంగంలో సాధారణంగా మారింది. ఇప్పటికే మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి లగ్జరీ బ్రాండ్‌లతో పాటు హ్యుందాయ్, హోండా, స్కోడా వంటి ప్రముఖ కంపెనీలు కూడా జనవరి నుంచి తమ కార్ల ధరలను 2 నుంచి 3 శాతం వరకు పెంచనున్నట్లు ప్రకటించాయి. ఇదే ధోరణిలో మరిన్ని సంస్థలు ముందుకు వచ్చే అవకాశముందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.నిఅయితే దేశీయ ఆటో దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా మాత్రం ప్రస్తుతానికి జనవరిలో ధరలు పెంచే ఆలోచన లేదని స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఉత్పత్తి వ్యయాలు మరింత పెరిగితేనే ధరల సవరణపై నిర్ణయం తీసుకుంటామని మహీంద్రా తెలిపింది. ఈ నేపథ్యంలో ఎంజీ కారు కొనాలనుకునే వారు ధరల పెంపు అమల్లోకి వచ్చేలోపు నిర్ణయం తీసుకుంటే కొంతమేర లాభపడే అవకాశం ఉందని ఆటో మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

# మహేష్-రాజమౌళి 'గ్లోబల్ అడ్వెంచర్'..




**హైదరాబాద్** భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డులు సృష్టించేందుకు సిద్ధమవుతున్న దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ29 నుంచి భారీ అప్‌డేట్ వెలువడింది. సినిమా ప్రమోషన్లలో భాగంగా 'వారణాసి టు ది వరల్డ్' పేరుతో ఐమాక్స్ ఫార్మాట్‌లో ప్రత్యేకంగా రూపొందించిన ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ ట్రైలర్‌ను పూర్తిస్థాయిలో ఐమాక్స్ స్క్రీన్‌ల కోసం ప్రత్యేకంగా చిత్రీకరించగా, 1.43 ఆస్పెక్ట్ రేషియోలో విడుదల కావడంతో ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ అనుభూతిని అందిస్తోంది. హాలీవుడ్ యాక్షన్ చిత్రాలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో సాంకేతిక విలువలతో ఈ చిత్రాన్ని రాజమౌళి తీర్చిదిద్దుతున్నట్లు ట్రైలర్ స్పష్టంగా చూపిస్తోంది.నిఈ సినిమా కథ ఆధ్యాత్మిక నగరం వారణాసిలో ప్రారంభమై, అక్కడి నుంచి ప్రపంచంలోని వివిధ దేశాల మీదుగా సాగే గ్లోబల్ అడ్వెంచర్‌గా రూపొందుతోంది. 'గ్లోబ్ ట్రాటింగ్ అడ్వెంచర్' జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మహేష్ బాబు సాహసోపేతమైన ప్రయాణికుడిగా కనిపించనున్నారని ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. భారీ స్కేల్ యాక్షన్ సన్నివేశాలు, గ్రాండ్ విజువల్స్, అంతర్జాతీయ స్థాయి మేకింగ్‌తో 'వారణాసి' సినిమా ప్రపంచ స్థాయి ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకుని రూపొందుతున్నదన్న అంచనాలు మరింత బలపడ్డాయి. ఐమాక్స్ ట్రైలర్ విడుదలతో ఈ ప్రాజెక్ట్‌పై ఉన్న హైప్ ఒక్కసారిగా రెట్టింపైంది.

# వెంకటేష్ త్రివిక్రమ్ కాంబోలో 'ఆదర్శ కుటుంబం'..



**హైదరాబాద్** విక్టరీ వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి భారీ విజయం తర్వాత అదే స్థాయికి తగ్గట్టు తన తదుపరి సినిమాను జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నాడు. అభిమానులు చాలా కాలంగా ఎదురుచూస్తున్న వెంకటేష్□త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న కొత్త చిత్రానికి 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. హారిక హాసిని ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా ఇటీవలే షూటింగ్ ప్రారంభించుకుంది. వెంకటేష్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ రచయితగా పనిచేసిన సంగతి తెలిసిందే. ఆ కాంబోలో వచ్చిన సినిమాలు సూపర్ హిట్లుగా నిలవడంతో, ఇప్పుడు గురూజీ డైరెక్టర్‌గా వెంకీని తెరకెక్కిస్తుండటంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.నిమొదట ఈ చిత్రాన్ని 2026 సమ్మర్‌లో విడుదల చేయాలని మేకర్స్ భావించారు. అయితే తాజా ఇండస్ట్రీ టాక్ ప్రకారం, సమ్మర్ కన్నా 2026 సెకండ్ హాఫ్‌లో వచ్చే దసరా పండుగ సీజన్‌కు రిలీజ్ చేయడం బెటర్ అనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. దసరా సమయంలో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు ఎక్కువగా వస్తుండటంతో, ఫ్యామిలీ ఎమోషన్స్‌కు ప్రాధాన్యం ఉన్న 'ఆదర్శ కుటుంబం'కు అది పర్ఫెక్ట్ స్లాట్ అవుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ కారణంగానే రిలీజ్ డేట్ విషయంలో మార్పులు జరిగే అవకాశం ఉందని సమాచారం.నిఇక 2026 సెకండ్ హాఫ్‌లో ప్రభాస్ నటిస్తున్న 'ఫౌజీ' సినిమా కూడా విడుదల ప్లానింగ్‌లో ఉంది. జనవరిలో 'రాజా సాబ్'తో ప్రభాస్ రానుండటంతో, 'ఫౌజీ'ని ఆగస్టు లేదా డిసెంబర్‌కు షిఫ్ట్ చేసే చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో వెంకటేష్ సినిమా దసరాకు వస్తే బాక్సాఫీస్ పరంగా సేఫ్ ఆప్షన్‌గా మారుతుందని భావిస్తున్నారు.నిఈ చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. 'హిట్ 3', 'తెలుసు కదా' వంటి సినిమాలతో ఇప్పటికే తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీనిధికి, త్రివిక్రమ్ దర్శకత్వంలో నటించడం మరో ప్లస్‌గా మారనుంది. 'ఆదర్శ కుటుంబం' పూర్తి అయిన తర్వాత వెంకటేష్ మరో యువ హీరోతో సినిమా చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు త్రివిక్రమ్ ఈ సినిమాను 'సంక్రాంతికి వస్తున్నాం' కంటే పెద్ద హిట్‌గా నిలపాలని గట్టిగా కృషి చేస్తున్నారని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది.

# కేకేఆర్‌తో బాద్‌షా సూపర్ సంపాదన..



**ముంబై** భారతదేశంలో క్రికెట్ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, అది వేల కోట్ల వ్యాపారం. ఈ వ్యాపారంలో అత్యంత తెలివిగా పెట్టుబడి పెట్టి భారీ లాభాలు అందుకుంటున్నవారిలో బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ ముందువరుసలో ఉన్నాడు. సినిమాల్లో హిట్లు, ఫ్లాపులు ఎలా ఉన్నా.. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ యజమానిగా ఆయన సంపాదన చూస్తే ఎవరికైనా మైండ్ బ్లాక్ కావాల్సిందే.నికేకేఆర్‌కు వచ్చే ఆదాయం ప్రధానంగా బీసీసీఐ రెవెన్యూ షేర్, మీడియా హక్కులు, సెంట్రల్ స్పాన్సర్‌షిప్‌లు, జట్టు జెర్సీపై ఉన్న బ్రాండ్ ఒప్పందాలు, టికెట్ అమ్మకాలు, ప్రైజ్ మనీ ద్వారా వస్తోంది. ఒక్కో ఐపీఎల్ సీజన్‌లో కేకేఆర్‌కు సుమారు రూ. 250 నుంచి రూ. 270 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనాలు చెబుతున్నాయి. ఇందులో ఆటగాళ్ల జీతాలు, జట్టు నిర్వహణ, ప్రయాణాలు వంటి ఖర్చులకు దాదాపు రూ. 100 కోట్లు ఖర్చవుతాయి.నిఅన్ని ఖర్చులు పోను చూస్తే, ఒక్కో సీజన్‌కు కేకేఆర్‌కు రూ. 150 నుంచి రూ. 170 కోట్ల వరకు నికర లాభం వస్తుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇందులో షారూఖ్ ఖాన్‌కు ఉన్న వాటా సుమారు 55 శాతం. ఈ లెక్కన కేవలం ఐపీఎల్ ద్వారా మాత్రమే ఆయనకు ఏడాదికి సుమారు రూ. 80 కోట్ల వరకు వ్యక్తిగత లాభం వస్తోందని అంచనా.నిఐపీఎల్ విలువ పెరుగుతున్న కొద్దీ కేకేఆర్ జట్టు బ్రాండ్ విలువ కూడా భారీగా పెరిగింది. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 ప్రకారం షారూఖ్ ఖాన్ నికర ఆస్తి విలువ సుమారు రూ. 12,490 కోట్లు. గత ఏడాదిలోనే ఆయన ఆస్తి సుమారు రూ. 5,000 కోట్ల వరకు పెరగడం గమనార్హం. ఇందులో కేకేఆర్ సాధించిన విజయాలు, ముఖ్యంగా 2024 ఐపీఎల్ టైటిల్ కీలక పాత్ర పోషించాయి.నిఐపీఎల్ 2026 కోసం కూడా కేకేఆర్ భారీ ప్లానింగ్‌తో ముందుకెళ్తోంది. కామెరూన్ గ్రీన్‌ను రూ. 25.20 కోట్లకు కొనుగోలు చేయడం వంటి నిర్ణయాలు జట్టును మరింత బలోపేతం చేశాయి. జట్టు విజయవంతమైతే, బాద్‌షా క్రికెట్ రంగంలో సంపాదించే లాభాలు సినిమాల బాక్సాఫీస్ రికార్డులను మించి పోవడం ఖాయమనే మాట వినిపిస్తోంది.

# లియాన్ చేతిలో మెక్‌గ్రాత్ రికార్డు బ్రేక్..



**అడిలైడ్** ఆస్ట్రేలియా స్పిన్ మాంత్రికుడు నాథన్ లియాన్ మరో చారిత్రక ఘనతను సాధించాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ ఓవల్ వేదికగా జరిగిన మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో లియాన్ గ్లెన్ మెక్‌గ్రాత్ పేరుతో ఉన్న అత్యధిక టెస్ట్ వికెట్ల రికార్డును బద్దలు కొట్టాడు. ఈ ఘట్టం క్రికెట్ అభిమానులకే కాదు, లైవ్ కామెంట్రీలో ఉన్న మెక్‌గ్రాత్‌కు కూడా ప్రత్యేక క్షణంగా మారింది.నిఈ మ్యాచ్‌కు ముందు 562 వికెట్లతో ఉన్న లియాన్, ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో ఓలీ పోప్‌ను అవుట్ చేసి మెక్‌గ్రాత్ 563 వికెట్ల రికార్డును సమం చేశాడు. అదే ఓవర్ చివరి బంతికి బెన్ డకెట్‌ను క్లీన్ బౌల్డ్ చేసి 564వ వికెట్‌ను తన ఖాతాలో వేసుకుని ఆస్ట్రేలియా తరపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా తరపున షేన్ వార్న్ 708 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా, లియాన్ రెండో స్థానానికి చేరుకున్నాడు.నిగ్లెన్ మెక్‌గ్రాత్ తన 14 సంవత్సరాల టెస్ట్ కెరీర్‌లో 124 మ్యాచ్‌లు ఆడి 563 వికెట్లు పడగొట్టాడు. అదే రికార్డును లియాన్ 141 టెస్టులు, 261 ఇన్నింగ్స్‌లలో అధిగమించాడు. ప్రపంచవ్యాప్తంగా టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో లియాన్ ప్రస్తుతం 6వ స్థానంలో కొనసాగుతున్నాడు.నిఈ రికార్డు బ్రేక్ అయిన క్షణం మరింత ప్రత్యేకంగా మారడానికి కారణం మెక్‌గ్రాత్ రియాక్షన్. లియాన్ వికెట్ తీసిన సమయంలో కామెంట్రీ బాక్స్‌లో ఉన్న మెక్‌గ్రాత్ సరదాగా నటిస్తూ పక్కనే ఉన్న కుర్చీని ఎత్తి విసిరేయబోతున్నట్లుగా చేసిన హావభావాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తన రికార్డు ఒక స్పిన్నర్ చేతిలో పోవడాన్ని చిరునవ్వుతో స్వీకరిస్తూ లియాన్‌ను అభినందించడం అభిమానులను మరింత ఆకట్టుకుంది.నిలియాన్ కెరీర్‌లో మరో ఆసక్తికర విషయం ఏమిటంటే, అతడు క్రికెట్ ఆడే ముందు ఇదే అడిలైడ్ ఓవల్ మైదానంలో పిచ్ క్యూరేటర్‌గా పనిచేశాడు. అదే మైదానంలో ఇప్పుడు ఆస్ట్రేలియా లెజెండ్ రికార్డును బ్రేక్ చేయడం ఒక సినిమా కథలా ఉందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు.ని38 ఏళ్ల వయసులోనూ లియాన్ ప్రదర్శిస్తున్న పట్టుదల చూస్తే, రాబోయే రోజుల్లో మరిన్ని అరుదైన రికార్డులు అతని ఖాతాలో చేరడం ఖాయమనే నమ్మకం క్రికెట్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com